# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 25 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 12




## బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

పోలీస్‌లపై ప్రజలకు గౌరవం పెరిగే విధంగా విధులు నిర్వహించాలి

సిసి కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



7 లో



## ములుగు మున్సిపాలిటీ బిల్లుకు

# ఆమోదముద్ర కల్పించాలి

**రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మంత్రి సీతక్క భేటీ**

**జిల్లాలో దత్తత గ్రామం పై చర్చ**

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ ఇంకా గవర్నర్ ఆమోదం రాకపోవడంతో బిల్లు పెండింగ్లోనే ఉంది. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లుకు మోక్షం కల్పించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క గవర్నర్ విష్ణు దేవ్ వర్మను కలిశారు. ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని ఈ సందర్భంగా గవర్నర్ కు వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ఇంతకాలం మిగతా 2లో..

## విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమాలపై

# సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలనే ప్రతిపాదనల మంజూరికి కృషి చేస్తా**

**వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**మేయర్ అధ్యక్షతన 16 అంశాలకు అమోదం తెలిపిన కౌన్సిల్**

**15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం**





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 24, విద్యా, వైద్యం, అభివృద్ధి సంక్షేమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అమలుకు కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజులు హాజరైన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం తె లిపింది. ప్రస్తుత పాలక వర్గానికి చెందిన 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్ల మృతికి సంతాప సూచకంగా కౌన్సిల్ మౌనం పాటించి కౌన్సిల్ లో ప్రతిపాదిత 17 ఏజెండా అంశాల్లో 16 మిగతా 2లో..



5 లో

## జాతీయ రహదారుల అభివృద్దే అత్యంత కీలకం

గ్రామాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలి

మెరుగైన రవాణా సౌకర్యాలుంటేనే అభివృద్ధి

ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

అధికారులతో సమీక్ష సమావేశంలో

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్



8 లో



2 లో

## ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్

# వరికోల్ గ్రామం

విచ్చలవిడిగా అక్రమార్కుల అక్రమ ఇసుక దందా....?

## అంగన్వాడి కేంద్రాలలో వసూళ్ల పర్వం ?

ప్రతి కార్యకర్త నుండి రూ.500 వసూల్ ? 2లో..



## ములుగు మున్సిపాలిటీ బిల్లుకు

# ఆమోదముద్ర కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..

పెండింగ్లోనే ములుగు మున్సిపాలిటీ బిల్లు ఉందని, గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి నోచుకోలేక పోయిందని అన్నారు. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని చేర్చిన గత ప్రభుత్వం, అదే బిల్లులో జిహెచ్ఎంసి చట్టానికి సవరణలు ప్రతిపాదించడంతో గందరగోళంగా ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళం నడుమ 2022లో బిల్లును గత ప్రభుత్వం పాస్ చేసిందన్నారు. న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపిన గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్.దీంతో పెండింగ్ లోనే ములుగు మున్సిపాలిటీ బిల్లు. బిల్లు వివరాలు మంగళవారం మంత్రి సీతక్క గవర్నర్ కి అంద చేసి ములుగు కి మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లు కి ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా పర్యటనలో గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుంటారని ప్రకటించగా ఆ విషయంపై సైతం మంగళవారం భేటీలో చర్చకు వచ్చినట్లు సమాచారం. అంతేకాక అదిలాబాద్ జిల్లాలో సైతం గవర్నర్ పర్యటించాల్సిందిగా సీతక్క కోరగా గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. కాగా సీతక్క వెంట ఖానాపూర్ ఎంఎల్ఏ వేద్మ బొజ్జు ఉన్నారు.

## ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్ వరికోల్ గ్రామం

పరకాల రూరల్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్: ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్ గా నడి కూడ మండలం వరికోల్ నిలుస్తున్నదని ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రిపగలు సమయం లేకుండా ఇష్టారాజ్యంగా గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు అడ్డగోలుగా అక్రమ ఇసుక దందా నిర్వహిస్తు పరకాల పట్టణ కేంద్రానికి అధిక రేట్లకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నట్లు పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. వరి కోల్ గ్రామ ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామాన్ని అభివృద్ధి చేసిన తరుణంలో రైతులు పంట పొలాల వద్దకు వెళ్లే విధంగా వాగు వరకు రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి రోడ్డు పైనుండి గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు అక్రమ ఇసుక దందా నిర్వహిస్తూ అడ్డు అదుపు లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యాంగ రాత్రి పగళ్ళు అక్రమ ఇసుక తరలిస్తూ అధిక రేట్లకు విక్రయించడం జరుగుతున్నట్లు పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అనుమతులు లేకుండా ఇసుక దందా నిర్వహిస్తున్న నిర్వాహకులపై ప్రత్యేక దృష్టి సారించాలి. అని అప్పుడే అక్రమ ఇసుక దందాకు తెర పడుతుందని పలువురు వాపోతున్నారు.. అక్రమ ఇసుక దందా పై మరో సంచికలో ప్రత్యేక కథనం త్వరలో.

## విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమాలపై

# సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

### ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి..

అంశాలకు కౌన్సిల్ అమోదం తెలిపింది. మంత్రిగా మొదటి సారి కౌన్సిల్‌కు హాజరైన కొండా సురేఖకు మేయర్, కమిషనర్ , ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా మంత్రి కొండా సురేఖ ప్రతిజ్ఞ(ఓత్ ) చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జిడబ్ల్యూఎంసి పరిధిలోని అసెంబ్లీ నియోజకవ ర్గాలలో స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ఆమోదం నిమిత్తం పంపాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ నగరం స్వచ్ఛదనం పచ్చదనంతో పరిఢవిల్లేలా మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమ యంలో వరదల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారు ల శ్రమ ప్రశంసనీయమని వారిని అభినందిస్తూ ప్రశంస పత్రాలు కూడా జారీ చేయాలని మంత్రి కోరారు. మహానగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులతో సహా అదనంగా 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కౌన్సిల్ తీర్మానించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి మంజూరు కు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను సీఎం అమలు చేస్తున్నారని చెప్పారు. 2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. ఫార్మా , ఐటి , మా న్యూఫాక్చరింగ్ , ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ , స్టేడియం, ఎయిర్ ఫోర్టు, లాజిస్టిక్స్ పార్క్, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు, గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదకన చర్యలు చేపడుతున్నామని , వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నగరంలో డెంగ్యూ, మలేరియా సిజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 40 ఏళ్ల పై బడిన మహిళలను గుర్తించి వారికి మల్టీ విటమిన్ మందులను పంపిణి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుటకు గాను అన్ని చెరువులు , కుంటలలో గుర్రపు డెక్కలు తొలగించాలన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజులు మాట్లాడారు. సమావేశంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాఖడే, డిప్యూటి మేయర్ రిజ్వాన్ శమీమ్, మసూద్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రాలలో వసూళ్ల పర్వం ?

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: అంగన్వాడి కేంద్రాలలో పైసల్ వసూల్ పర్వం కొనసాగుతుంది పై అధికారుల పేర్లు చెప్పి కొంతమంది కార్యకర్తలు ప్రతి సెంటర్ నుండి రూ. 500 ఇవ్వాలని ఇటీవల ఆదేశాలను జారీ చేసినట్లు తెలిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఐ సి డి ఎస్ పరిధి కాటారం మండలంలోని గంగారం సెక్టార్ పరిధిలో 30 అంగన్వాడి కేంద్రాలు, కాటారం సెక్టార్ పరిధిలో 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. మండలంలో పనిచేస్తున్న ఐసిడిఎస్ అధికారులు లంచవతారాలుగా మారి అంగన్వాడీ కార్యకర్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. వారు అడిగినప్పుడు ఖచ్చితంగా మామూలు ఇవ్వాల్సిందే. లేనిపక్షంలో ఆ సెంటర్ పై కక్ష కట్టి తరచూ తనిఖీలు చేసి వారినీ ఇబ్బందులు గురిచేస్తున్నట్లు అంగన్వాడి కార్యకర్తల ద్వారా తెలిసింది. ప్రతి అంగన్వాడి కార్యకర్త నెలకు జీతం వచ్చిన రాకపోయినా అధికారులు అడిగిందంటే అమౌంటు ఇవ్వాల్సిందే. ఒకవేళ కార్యకర్తలకు సెలవు కావాల్సి వస్తే సంబంధిత అధికారులకు ఎంతో కొంత చెల్లించవలసిన పరిస్థితి నెలకొంది. కొందరు కార్యకర్తలు సక్రమంగా కేంద్రాలు నిర్వహించడం లేదని వారి వద్ద నుంచి ప్రతినెల ఆ అధికారులకు మామూలు వసూల్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న వారిపై ఈ అక్రమ వసూళ్లు చేయడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సెంటర్ నుండి 500 రూపాయలు వసూల్ చేయగా సుమారు రు. 30 వేల రూపాయలు జమ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వసూళ్లు ఎవరికోసం, ఎందుకోసమని అధికారులను వారు ప్రశ్నిస్తున్నారు. ఈ అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్న తతంగంపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కార్యకర్తల కోరుతున్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఈరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి 100 శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రొసిడ్యూర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన







అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని తెలిపారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ లు, తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో నాగేంద్రుడు

### ఆలయంలో ఎమ్మెల్యే రేవూరి బంధువుల పూజలు



గీసుగొండ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హవేలిలో ఉన్న ప్రసిద్ధమైన శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో తమలపాకులతో ,పలు రకాల పూలతో దర్శనమిచ్చారు.ఆలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బంధువులు భాస్కర్ రెడ్డి, స్వబాన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.కాగా జ్యోతిష్యంలో డాక్టర్ సాధించిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులను4 వారు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలెపల్లి రవీందర్ రావు, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నకిన బోయిన నాగరాజు , కక్కెర్ల సుభాష్ ,బొల్లం శివకుమార్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## హరివిల్లు తో విదార్థుల్లో ఉత్సాహం

### మండల నోడల్ ఆఫీసర్ కాలేరు యాదగిరి



కేసముద్రం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): హరివిల్లు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపాలని మండల నోడల్ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మండలం లోని ఉపాధ్యాయులకు రెండు రోజులుగా హరివిల్లు' పై జాయ్ ఫుల్ లెర్నింగ్ పేరిట జరుగుతున్న శిక్షణ మంగళవారం తో ముగిసింది. ఈ సందర్భంగా కాలేరు యాదగిరి.. మాట్లాడుతూ ప్రతి పాఠశాల సమయ సారిణీలో హరివిల్లుకు ఉదయం 30 నిమిషాల సమయం కేటాయించాలని,దీని ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి చదువులో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.అలాగే ప్రతి ఉపాధ్యాయుడు ప్రశస్త్ ఆప్పు డౌన్లోడ్ చేసుకొని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం. బి.రాజు, అర్పీలు వై.అశోక్,ఎం. సురేష్ నాయుడు, సీఆర్పీలు బి.స్వాతి, సుల్తానా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

# పంట నష్టపోయిన వారికి ఇంకా అందని సాయం

### మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు, ఆకేరువాగు వరదలతో అనుకోని విపత్తు జిల్లా ప్రజలను అల్లకల్లోలం చేసింది, కనీసం వరద బాధితులకు ప్రభుత్వ సాయం అయిన అందుతుందనుకున్నారు కానీ పరిస్థితి చూస్తే అలా లేదు, క్షేత్రస్థాయిలో సాయం అందక వందలాది మంది బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మాకు సాయం ఇంకా అందలేదని కన్నీరుమున్నీరు అవుతున్నారు, ఇంకొందరు పాడిపంటలు కోల్పోగా మరికొందరు ఉపాధి కోల్పోయి కన్నీరు పెడుతున్నారు ఒక్కొక్కరిది ఒక్కో బాధ విపత్తు కలిగించిన విషాద గాథ, మెలికలు షరతులు లేకుండా నష్టపోయిన ప్రతి కుటుంబానికి పరిహారం ఇవ్వాల్సిందే, రాజకీయాలకతీతంగా నష్టపరిహారం అందాలి వరద బాధితులకు చేసే సహాయం దగ్గర కూడా ప్రభుత్వం మాట మార్చడమేనా? ఇది మీ మోసపూరిత వైఖరి కాదా? నామమాత్రంగా సహాయం చేసి చేతులు దులుపుకుందామనుకుంటున్న మీ బాధ్యతారాహిత్యాన్ని చూసి వరద బాధితులు లబోదిబోమంటున్నారు. ఇంకా జిల్లా ప్రజలకు చాలా వరకు నష్ట పరిహారం అందలేదు బాధితులను ఆదుకోకుండా బాధ పెట్టడం ఎందుకుని పంట నష్టపోయిన రైతులకు ఇంకా ఎలాంటి సాయం అందలేదు జిల్లా లో చెరువు కట్టలు తెగిపోతే ఇప్పటివరకు చేరువుకట్ట మరమ్మత్తులు చేయలేదు, రోడ్లు బ్రిడ్జిలు వరద తాకిడికి దెబ్బతినగా రవాణా సౌకర్యానికి ప్రజలు



ఇబ్బంది పడుతున్నారని మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ కి మెమోరండం ఇచ్చారు ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన యాసంగి పంటలకు రైతులకు నీళ్ల అందే విధంగా ఇబ్బంది కలగకుండా చెరువుకట్ట మరమ్మతులు మొదలుపెట్టాలని నష్టపోయిన ప్రతి బాధితుడి నష్ట పరిహారం అందేవిధంగా న్యాయం చేయాలని అలాగే గత ప్రభుత్వం లో అభివృద్ధి పనులు పూర్తి చేసిన వారి పెండింగ్ బిల్లులు సకాలంలో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్24,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంతానేదార్ పల్లి గ్రామంలో అలుగోజు లక్ష్మి అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు లక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించితక్షణ ఖర్చుల నిమిత్తం రు. 12,600 లు ఆర్థిక సాయం అందజేశారు.ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేలెదే వెంకన్న,మాజీ మార్కెట్ డైరెక్టర్ దుంపల పద్మరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్ రెడ్డి లింగారెడ్డి ,మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ హరిత ఇంద్రసేన రెడ్డి,సీనియర్ నాయకులు చుక్కరమేష్, మార్క రాజు,మాచర్ల కుమారస్వామి, ఉప్పలయ్య,



మంతెనలక్ష్మరెడ్డి ,హరీష్, మహిపాల్ రెడ్డి, రాజు,రాజేంద్రప్రసాద్, బిక్షపతి, కొమురయ్య,ఆకుల కుమారస్వామి, కృష్ణంరాజు, రాంరెడ్డి,గాదెఅనిల్,సుధాకర్, దయాకర్, తిరుపతి,సత్తయ్య, నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ తాటికొండ రాజయ్య ఆదేశాలమేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డిలు లక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం రు. 5000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి,మాజీ అధ్యక్షుడు మంతెన ధర్మారెడ్డి,చల్ల అనిల్ రెడ్డి,గాదె పురుషోత్తం,పగిడిపల్లి వెంకటేష్,కొలిపాక రమేష్,బాస్కుల జైహింద్,మేకల ప్రవీణ్,ఈదులకంటి పద్మారెడ్డి,జక్కుల సాంబరాజు,గాదె బచ్చయ్య, గుండె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే సేవా భావం అలవర్చుకోవాలి

### ఎల్బీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

### లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డిహెచ్ రావు

వరంగల్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. మంగళవారం వరంగల్ జిల్లా లాల్ బహదూర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిదని పేర్కొన్నారు.సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు, సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుందన్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్లో వలంటీర్లుగా చేరతారని,సమాజాభ్యుదయమే ధ్యేయంగా సేవలందిస్తున్న జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్)ను 1969 సెప్టెంబరు 24న ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను



ప్రదానం చేశారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఏ రాఘవేందర్ రెడ్డి, హింగే రాజేశ్వర్ రావు,ఉమ్మగొని శ్రీనివాస్, డిగ్రీ కోఆర్డినేటర్ మధుకర్ రావు , ప్రభాకర్ మరియు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో రజకులకు స్థానం దక్కాలి

### రజక సంఘం మండల అధ్యక్షులు ఉప్పలయ్య



నెల్లికుదురుసెప్టెంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య): సర్పంచ్ ఎన్నికల లో అవకాశం ఉంటే రజ కులు ముందుండాలని రజక సం ఘం మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య అన్నారు. మంగళ వారం సూర్య ప్రతినిధితోఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో 37 తోకా ర్పొరేషన్ ను చైర్మన్గా ప్రకటించి రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయకపో వడంతోబీసీలలో అట్టడుగు వర్గా ల్లో ఉన్నతరజక జాతినిప్రభుత్వంవిస్మరించిందని అన్నారు. రజక సంఘం ప్రయోజనాల పైపలు మార్లు రాష్ట్రముఖ్యమంత్రికి వినతిపత్రాలు అంద జేసిన ప్రయోజనంలేదనివాపోయారు.ఇప్పటికైనా అవకాశంవస్తే సర్పంచ్ ఎన్నికలలోముందుంటామని అన్నారు.రజక సంఘం అభివృద్ధికి తోడ్పడే విధంగారజక సంఘం ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ గాచోటుఇవ్వాలనిరజక సంఘ సభ్యులు కోరుతున్నట్లు తెలిపారు.

## జన్నె సాయి శ్రీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని పాత ఇస్సి పేట గ్రామానికి చెందిన జన్నె రాజు కుమార్తె సాయి శ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీ భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. చిన్నారి చిత్రపటౌ వద్ద నివాళులు అర్పించి, ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బలుగురి తిరుపతిరావు , మాజీ చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్రావు పాత ఇస్సి పేట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, శ్రీనివాస్,జన్నె కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ శుభ్రత పాటించాలి

### చెల్పూర్ ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ స్వాతి

### నగరంపల్లి లో వైద్య శిబిరం



గణపురం సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ స్వీయ శుభ్రతను పాటించాలని చెల్పూర్ ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ స్వాతి అన్నారు. మంగళవారం చెల్పూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంపల్లి లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీటిని వేడి చేసి చల్లార్చిన అనంతరం సేవించాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని అందుకు ప్రతి ఒక్కరు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్, హెల్త్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, శ్రీనివాస్, ఏఎన్ఎం లు సుజాత, మమత, సరిత, జి, సుజాత, కల్పన, అమల, ధన రేఖ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

### ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ధర్మారావుపేటలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో

### ఉచిత మెగా వైద్య శిబిరం



గణపురం సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో జి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం



ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్ లు చేయించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ కు డాక్టర్లు కంటి, బీపీ పరీక్షలు చేశారు. గ్రామంలోని సుమారు 250 మందికి డాక్టర్లు, సిబ్బంది కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలింత మృతి



కురవి సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మహబుబాబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఇద్దరు కవలలకు జన్మనిచ్చిబాలింత మృతి చెందింది.వివరాల్లోకి వెళితే కురవి మండలం మోదుగుల గూడెం గ్రామానికి చెందిన గర్భిణీ అనుబత్తుల నిఖిత (25) కు గత రెండు రోజుల క్రితం ఎనిమిదవ నెలలోనే పురిటి నొప్పులు రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు కవలలకు జన్మనిచ్చింది.ఈ క్రమంలోనే అధిక రక్తస్రావమవుతుండగా మైరుగైన వైద్యం కోసం వైద్యులు వరంగల్ కు తీసుకెళ్ళాలని సూచించడంతో అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందింది.ఒక్కగానొక్క బిడ్డ మృతిచెందటంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.పసికందుల పరిస్థితి ఏంటని ఎంత ఘోరం చేశావు దేవుడా అంటూమృతిరాలు తల్లి శోకించడం చూసిన గ్రామస్తులు సైతం కన్నీరు మున్నీరయ్యారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట సెప్టెంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లిలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంత కొమురయ్య మృతి పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన కుమారుడు బొంత కుమార్ కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, మంకు కరుణాకర్ రెడ్డి, బాదావత్ వీరు నాయక్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ స్వామి, ఆకుల అశోక్, షేక్ ఖయాజ్, తేజావత్ శివ, సురేష్, జిడ్డి బాబు, రాంచంద్రు, భూపాల్, స్వామ్య, రాకేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ....సర్కార్ గుడ్ న్యూస్

### నెరవేరనున్న ఇందిరమ్మ ఇళ్ల కల....?

### అక్టోబర్ 15 నుంచి లబ్ధిదారుల ఎంపికపై రూపకల్పన

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

మొగుళ్ల పెల్లి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు హామీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేర్చాలని సంకల్పంతో ప్రభుత్వ నిర్ణయం తీసు కోవడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్రబెల్లి పున్నం చంద ర్రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకుంటూ వస్తుందని ఎర్రబెల్లి పున్నంచందర్రావు అన్నారు , ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ తెలపడం సంతోషకరమన్నారు.తెలంగాణ ప్రభుత్వం.ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి కీలక నిర్ణయం తీసుకున్నాడని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో వారం రోజుల్లో విధి విధానాలు రూపొంది స్తామని రాష్ట్ర గృ హనిర్మాణ శాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలప డం సంతోషకరమన్నారు . ఈ ప్రకటనతో పేదింటి లబ్ధిదారుల కల నెరవేరబోతున్న దని పేర్కొన్నారు.దీంతోపాటుగా అక్టోబర్ 2 నుంచి రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల పంపిణీ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని మంత్రి తెలిపడం అభినొదనీయమన్నారు. రాష్ట్రంలో పేదల ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనున్నారన్నారు..సొంతగా స్థలం ఉండి ఇండ్లు కట్టుకునే పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు మంజూరు చేయనున్నారు. ఇక సొంతగా స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం కింద రూ. 5లక్షలు అందిస్తామని తెలపడం సంతోషకరమని పేర్కొన్నారు.



### యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్‌లు

## త్వరగా పూర్తి చేయండి

### హనుమకొండజిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో సెప్టెంబర్ 27 లోగా యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా టూరిజం అధికారి యం. శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలని తెలిపారు. వంగర టూరిజం ప్రాజెక్టు పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు సూచించారు. టూరిజం సెక్రటరీ ఆదేశాల ప్రకారం హై స్కూల్ చదువుతున్న విద్యార్థుల నుండి ఉన్నత విద్యా వరకు అన్ని విభాగాల్లో టూరిజం క్లబ్ లు ఏర్పాటు చెయ్యాలని జిల్లా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ అధికారి యం శివాజీ మాట్లాడుతూ జిల్లాలో ఏకో టూరిజం,ఇతర ప్రాజెక్టులు అటవీ శాఖ అధికారుల సమన్వయంతో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. టూరిజం క్లబ్ లు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లు కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమం లో పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, కేంద్ర పురావస్తు శాఖ అధికారి మల్లేశం, విద్యా శాఖ అధికారి వాసంతి, ఆర్టిసి మేనేజర్ ధరంసింగ్, టూరిజం డీ ఈ యం ధనరాజ్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోపాల్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి భిక్షపతి, నీటి పారుదల శాఖ నుండి రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమం

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై

### జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్24,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రం లో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్






దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసీజర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు.బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్,తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసిల్దార్స్ భగవాన్ రెడ్డి, సైదులు, డిసిఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల అభివృద్దే అత్యంత కీలకం

### గ్రామాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలి

### వాణిజ్య వాహనాల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి

### మెరుగైన రవాణా సౌకర్యాలుంటేనే అభివృద్ధి

### ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 24 ,మేజర్ న్యూస్(సూర్య): అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర అత్యంత కీలకమని మెరుగైన రవాణా వ్యవస్థ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళ వారం హైదరాబాద్ లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ కలిసి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబందించిన వినతి పత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు. ఈ సందర్బంగా రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ కు పలు సమస్యలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు. అందులో నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం జాతీయ రహదారి లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణపురం వరకు సర్వీస్ రోడ్డును పొడిగించాలని కోరారు. ఆయా గ్రామాలకు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న పెండ్యాల గ్రామ పరిధిలో సెంట్రల్ లైటింగ్ లేనందున ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. కావున సర్వీస్ రోడ్డు పొడిగింపుతో పాటు ఆయా గ్రామాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదలను తగ్గించడానికి వీలు కలుగుతుందని అన్నారు. అలాగే ఎన్ హెచ్–563లో భాగంగా వరంగల్ –ఖమ్మం జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు. జగిత్యాల నుండి కరీంనగర్ నుండి వరంగల్ నుండి ఖమ్మం వరకు విస్తరించి ఉందని అందులో జగిత్యాల నుండి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్ నుండి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని కాని రెండు లైన్ల రహదారిగానే ఉందని పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉందని, పారిశ్రామిక, వాణిజ్య వాహనాలలో సరుకుల రవాణా పెరిగి పోయిందని వివరించారు. ప్రయాణికుల భద్రత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్ హెచ్ –563లో వరంగల్ నుండి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. అలాగే ఎన్ హెచ్–353 లో సీఆర్ నగర్, భూపాలపల్లి నుండి ఘనపూర్ వరకు బై పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. భూపాలపల్లి పట్టణం వాణిజ్య పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణమని అన్నారు. బొగ్గు, ఇసుక, యాష్ లిఫ్టింగ్ తో భారీ వాణిజ్య వాహనాలు పెరగడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు





ఎదుర్కొంటున్నారని తెలిపారు. దింతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరగడం వల్ల మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని వివరించారు. భద్రత కారణంగా భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఏర్పడుతుందని కావున బై పాస్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ చెప్పిన పై విషయాలపై సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణాపురంలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు సెంట్రల్ లైటింగ్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని దీనికి సంబందించి వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్థల పరిశీలన చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సర్వీస్ రోడ్ల ఏర్పాటును పరిశీలించి ప్రతిపాదనలు నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని తెలిపారు. అలాగే వరంగల్ –ఖమ్మం నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి సంబందించిన ప్రతిపాదనలు సైతం నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని వెల్లడించారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు 660కోట్లతో మంజూరు అయి టెండర్ దశలో ఉందని, వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, ఎన్ హెచ్ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం

### త్వరలోనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి సెప్టెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): గత ప్రభుత్వం హాయంలో అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్రంలో ప్రజా రంజకపాలన కొనసాగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండలంలోని 83 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే గత ప్రభుత్వ హాయంలో అప్పుల పాలు అయిందన్నారు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి






పరిచేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రజా రంజిక పాలనను కొనసాగిస్తున్నారు అన్నారు త్వరలోనే ప్రతి కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని నిరూపించుకుంటుందన్నారు నిరుపేదలు ఆసుపత్రులలో ఆపద సమయంలో పెట్టుకున్న ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందించి వారి కుటుంబాన్ని ఆదుకుంటున్నామన్నారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నివారణ కోసం సత్వర చర్యలు చేపట్టాలన్నారు విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవు అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏవో వీరభద్రం ఎంపీ ఓ ప్రకాష్ నాయకులు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి విజయపాల్ రెడ్డి మంద యాకోబు రెడ్డి మహేందర్ రెడ్డి మాచర్ల ప్రభాకర్ వెంకన్న వనజ రాణి తదితరులు పాల్గొన్నారు

## వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో 27వార్డు పరిధిలో డోలి శ్రీనివాస్ ఇంటి దగ్గర నుండి దుగ్గి గోపాల్ ఇంటి వరకు ఎంజీఎఫ్(మున్సిపల్ జనరల్ ఫండ్స్) నుండి మంజూరైన రూ.2లక్షలతో సీసీ రోడ్ల వెంబటి సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం 27వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అయినా మాట్లాడుతూ గత ఐదేండ్లుగా వార్డులో ఉన్న తాగునీటి సమస్యలను పరిష్కరించడమే కాకుండా మౌలిక సదుపాయల కల్పనతో 27వార్డును అభివృద్ధి పథంలో నడిపించామని తాజాగా నిర్మితమవుతున్న డ్రైనేజీలతో వానకాలంలో ఎదురయ్యే వరద సమస్యలతో పాటు రోజువారీ సమస్యలు తీరనున్నాయి అని అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో దుగ్గి గోపాల్,డోలి శ్రీనివాస్, దుగ్గి రాంగోపాల్, దుగ్గి రమేష్, సట్ల రాజు, దుగ్గి



కార్తీక్, నిమ్మల వేణు, తదితరులు పాల్గొన్నారు.




## ఏటూర్ నాగారం డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా దినోత్సవ కార్యక్రమం

ఏటూరు నాగారం. సెప్టెంబర్ 24. మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశల మంగళవారం రోజున 'జాతీయ సేవా పథకం దినోత్సవం ' ను పురస్కరించుకొని ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ సిహెచ్ .వెంకటయ్య నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక పాల్గొని విద్యార్థులకు జాతీయ సేవా విధానము గురించి దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు కలిసి కళాశాల ప్రాంగణంలో గల చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి కళాశాలలోని రోడ్డును శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి. నవీన్, డాక్టర్ పి జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్ని,రమేష్, శేఖర్,జీవ వేణి మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులుగా ఆకుల నాగయ్యనియామకం

### మాజీ జెడ్పిటిసి చేతులమీదుగా నియామక పత్రం అందజేత

నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థఅయినా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగాతననునియమించినట్లు ఆకుల నాగయ్యతెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లోఏర్పాటు చేసిన సమావేశంలోఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్ ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగాఆకుల నాగయ్యనియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూతన నియా మకంతోతనపై మరింత బాధ్యత పెరిగిందని





అన్నారు.నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులువీరేందర్,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్ ,మానుకోట టౌన్ అధ్యక్షులు గణపురంఅంజయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డికిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,పులి వెంకన్న,సీనియర్ నాయకులువరిపెల్లి ఉప్పలయ్య,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులను తీసుకురావాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లాకు వివిధ క్రీడాంశాలలో రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు అవార్డులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ లోని జేఎన్ఎస్ లో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు వివిధ క్రీడల్లోనూ రాణించాలన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విధంగానే రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారని పేర్కొన్నారు. సైన్స్ మేళాను కలెక్టర్ సందర్శించి సైన్స్ సంబంధిత హనుమకొండ ప్రయోగ ప్రదర్శనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సైన్స్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు చాలా అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సైన్స్ మేళాలో కూడా ఈ ప్రాజెక్టుల ప్రదర్శనలు విజయం సాధించాలన్నారు. జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. అజిజ్ ఖాన్ మాట్లాడుతూ స్వామి వివేకనంద యువతకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పరశురాములు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## సీఎం సహాయ నిధికి విద్యార్థుల చేయూత

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్); ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడ వరద బాధితుల సహాయార్థం పట్టణంలో పాఠశాల విద్యార్థులు సీఎం సహాయ నిధికి 25వేల రూపాయలను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు అందించారు. జనగామ పట్టణంలోని స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపల్ బాసాని శ్రీధర్ రెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం పట్టణంలోని ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం అందరు కలిసి పనిచేసి విరాళాలు సేకరించడం హర్షనీయమని ఆయన అన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఆంధ్ర జ్యోతి డెస్క్ జర్నలిస్ట్ కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతి ఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య ఏర్పడింది. హైదరాబాద్లోని నీమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్ను(ఓపెన్ హార్ట్ సర్జరి) జరిపి, కంతిని తొలగించారు. కాగా, రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని , వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.

# గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ఆర్సిఓ కార్యాలయం మహబూబాబాద్‌లోనే ఉంటుంది

## మంత్రి దనసరి అనసూయ సీతక్క



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్24,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా లోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ఆర్ సి ఓ కార్యాలయం ములుగుకు తరలిస్తున్నారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా.దనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగు లో సబ్ ఆర్ సి ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని సబ్ ఆర్ సి ఓ కార్యాలయం ఏర్పాటు తో ఇటు భూపాలపల్లిజిల్లా తో పాటు, ములుగు ప్రాంతాల ప్రజలకు ఉపయోగ పడుతుంది కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని మహబూబాబాద్ నుండి ఆర్ సి ఓ కార్యాలయంను ములుగు తీసుకుపోతున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ప్రజలెవ్వరు ఇది నమ్మవద్దని,అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నుఅందుబాటు లోకి తీసుకు రావడం కోసం నా ప్రయత్నం ఉంటుంది అంతే తప్ప వేరే కాదని అభివృద్ధి విషయ ములో ములుగు జిల్లా నే కాకుండా మహబూబాబాద్ మరియు రాష్ట్ర అభివృద్ధిలో నేను పాలుపంచుకుంటానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

# అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

మహాదేవపూర్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. మంగళవారం కాళేశ్వరం కార్యని ర్వహణాధి కార్యాలయంలో దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయుట, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుట, సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు తదితర అంశాలపై దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ కాళేశ్వరం దేవాలయం తెలంగాణలోని ప్రముఖ శైవ క్షేత్రమని, ఈ దేవాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించన్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో దేవాలయం అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను పొందుపరిచాలని అన్నారు. ప్రధానంగా దేవాలయ విస్తరణ, ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడం, పునర్నిర్మాణం , ఆధునీకరణ చేయడం, యాత్రికుకు సదుపాయాలు కల్పన, యాత్రికుల కోసం ఆవాస సదుపాయాలు, భోజన శాలలు, పార్కింగ్ స్థలాలు మరియు సురక్షితమైన నీటి సదుపాయాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడం, దేవాలయం చుట్టూ పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయడం, స్థానిక సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజియంలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భద్రతను పెంచేందుకు ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, దేవాదాయ, పర్యాటక శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీము ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా మంజూరైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కాళేశ్వరం దేవాలయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని తద్వారా ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రం ఎంతో అభివృద్ధి చెంది భక్తులతో విరాజిల్లుతుందని అన్నారు. భక్తులకు ఉత్తమ సేవలను అందించడం, పర్యాటకుల సంఖ్యను పెంచడం ఈ మాస్టర్ ప్లాన్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గోదావరి వద్ద నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ నుండి వ్యర్ధాలు గోదావరిలో కలుపుతున్నారని ప్రజలు తెలుపగా



తక్షణం ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాచార పౌర సంబంధాలు, దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పనలో రాజీ పడొద్దు అని తెలిపారు కాలేశ్వరం వచ్చే భక్తులు మహిళలు పురుషులు బట్టలు మార్చుకునేందుకు స్నానాలు గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు ఎంతో ప్రాసిస్తే ఉన్నటువంటి ప్రాసిస్త్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భక్తులపైన ఇటు అధికారులు పైన ఉందని తెలిపారు నిర్మాణంలో ఉన్న 100 గదుల నిర్మాణ లను ప్రతిఘటన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. అస్థికలు భద్రప్రచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 19.39 కోట్ల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన పనుల్లో 12.07 కోట్ల విలువ గల పనులు పూర్తి అయ్యాయని మిగిలిన పనుల్లో భూ సమస్య వల్ల 4 పనులు ఆగిపోయాయని,ఒక పని రద్దు జరిగిందని, 3 పనులు ప్రగతిలో ఉన్నాయని పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# నదులను కలుషితం కాకుండా కాపాడుకోవాలి



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్24,మేజర్ న్యూస్(సూర్య): అంతర్జాతీయ నదుల దినోత్సవం సందర్భంగా 10 వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎన్ సీసీ విద్యార్థులు అందుబాటులో ఉన్న చెరువులు కుంటలను పరిశీలించి వ్యర్థ పదార్థాలతో నీటిని కలుషితం కాకుండా ఉంచాలనే ఉద్దేశ్యంతో అందులో ఉన్న వ్యర్థ వస్తువులను తొలగించడం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారి ఆర్ శాంతి విద్యార్యులనుద్దేశించి మాట్లాడుతూ గంగా నది భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ, పురాణ నదిగా పరిగణించబడుతుందన్నారు. గంగానది హిందువులకు అత్యంత పవిత్రమైన నది అని దీనిని దేవతగా పూజిస్తారని పేర్కొన్నారు. గంగా నది హిమాలయాలలోని గంగోత్రిలో పుడుతుందని గంగానదికి ఉన్నంత ప్రాముఖ్యతను, ఘనతను పొందిన నది ప్రపంచంలో మరొకటి లేదన్నారు. సింధు, గంగానదితో పాటు, గోదావరి నది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన నదన్నారు. గంగానది తర్వాత ఇది రెండవ అతిపెద్ద నదిగా పేర్గాంచిందన్నారు.భారతదేశాన్ని నదుల భూమిగా పిలుస్తారని భారతదేశంలో అనేక నదులు ఉద్భవించి ప్రవహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో ప్రధాన, చిన్న నదులతో సహా దాదాపు 200 ప్రధాన నదులు ఉన్నాయని వాటిని మన దేశంలో పవిత్రంగా భావిస్తారని తెలిపారు. నదులకు దేవతా హోదా కల్పిస్తూ వాటిని అమ్మవారిగా పూజిస్తారన్నారు. అయితే, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా రివర్ డే గా జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న అంతర్జాతీయ నదుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. నదుల హక్కు అనేది ఈ ఏడాది థీమ్ గా తీసుకుని నదులను జాతీయ ఆస్తులుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2005లో మొదటిసారిగా ప్రపంచ నదీ దినోత్సవాన్ని జరుపుకున్నారని ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులను రక్షించే లక్ష్యంతో ఈ వేడుకను ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నదుల దినోత్సవం భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో జరుపుకుంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక నదులు ఉన్నాయని ప్రతి నదికి దాని స్థల పురాణానికి సంబంధించి అద్భుతమైన కథ ఉంటుందన్నారు. దేశమంతటా ప్రవహించే నదులు వాటి వైభవాన్ని, అందాన్ని చాటిచెబుతున్నాయని వాటిని కలుషితం కాకుండా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ అంజిరెడ్డి,ఉపాధ్యాయులు కొల్లూరు ప్రకాశం,పరమేశ్వరి, విజయకుమారి, లలితకుమారి, రాజేంద్రప్రసాద్, రంజిత్ కుమార్, రఘుపతి, సోమరాజు పాల్గొన్నారు.



## నామినేటెడ్ పదవులు నామ మాత్రులకేనా

## కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలకు ఇదే ప్రదాన కారణామా?

డోర్నకల్ సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో వర్గవిభేదాలకు నామినేటెడ్ పదవుల వ్యవహారమే ప్రధాన కారణమా అంటే అవుననే సమాధానమే వినపడుతోందికాంగ్రెస్ పార్టీ పైకి చూడటానికి ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అధీనంలో ఉన్న లోపల ఎవ్వరికీ వారే యమునా తీరే అన్నట్లుగా మండల పార్టీ నాయకులు ఎవ్వరికీ వారే పత్రిక సమావేశలు,సోషల్ మీడియా వేదికగా పార్టీ పరువు బజార్లో వేసే విధంగా ఉందని ప్రజల్లో వినికిడి దీనికి రాబోయే రోజుల్లో నూతన పార్టీ అధ్యక్షుల నియమాకం, ప్రస్తుతం నామినేటెడ్ పదవుల వ్యవహారమే ముఖ్య కారణంగా కనిపిస్తోంది.మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు,గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే ఇవ్వాలని కోత్తగా పార్టీ లోకి వచ్చిన వారికి, ఆర్థికంగా బలంగా ఉండి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లో చేరే వారికి అవకాశం ఇవ్వోదని బహిరంగంగా చేర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే రామచంద్రునాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు చోరవ తీసుకుని నియోజకవర్గ నాయకులను సమన్వయం చేసి పార్టీని ఏక తాటి పైనా నడిపించాలని నిక్సాన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మనోవేదన.

## డి. ఎం జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 'బొడ్డు అశోక్ 'కు ఘన సన్మానం



నెల్లికుదురుసెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి గా బొడ్డు అశోక్ ను ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో రాజకీయ పార్టీల నేతలు,మండల జర్నలిస్టులు సయుక్తంగా ఘన సన్మానం నిర్వహించారు.ఈ సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర కీసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,తాజా మాజీ వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్ మాట్లాడుతూడిజిటల్ మీడియా రంగంలో దూసుకుపోతున్న తరుణంలో మీడియా రంగంలో అశోక్ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో కీలక పదవి అప్పజెప్పడం శుభాపరిణామని,భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి ప్రకాష్,జర్నలిస్టులు మద్ది వెంకటేశ్వర్లు,గొల్లపల్లి విజయ్ బాబు గౌడ్, మస్కపురి కుమారస్వామి, పొరండ్ల లక్ష్మయ్య,సిరబోయినజగన్ యాదవ్,జిలుకర శ్రీధర్,చీకటి జగదీష్ గౌడ్, పూస క్రాంతి,నంగునూరు సతీష్ ఆయా రాజకీయ పక్షాల నాయకులు నరసింహ నాయక్,తూళ్ళ వివేక్, బాణాల సంజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ జీవో నెంబర్ 25ను సవరించాల్సిందే



## టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్

కేసముద్రం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,రేషనలైజేషన్ జీవో నెంబర్ 25 ను సవరించాల్సిందేనని టీపీటీఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశాలలో రేషనలైజేషన్ జీవో నెంబరు 25 కు వ్యతిరేకంగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ... ప్రతి ప్రాథమిక పాఠశాలలో 11 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా రేషనలైజేషన్ చేయాలని ఆనాటి ప్రభుత్వం జీవో నెంబర్ 25 తీసుకువచ్చిందని ఐతే అన్ని సంఘాలు దీన్ని వ్యతిరేకించడం వల్ల ఆ జీవోను పక్కకు పెట్టిందని అన్నారు.ఒక్కటి నుంచి అయిదు తరగతులలో 60 మంది విద్యార్థులు ఉంటే వారికి 18 సబ్జెక్టులు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం అసాధ్య మన్నారు. అంతేకాదు ఇలాంటి బోధన ద్వారా విద్యా ప్రమాణాలు ఎలా మెరుగవుతాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . 11 కంటే ఎక్కువ ఉన్న ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటూ, పెరిగే ప్రతి 20 మంది విద్యార్థుల కు ఒక ఉపాధ్యాయున్ని అదనంగా ఇచ్చేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ ప్రవేశం పెడుతున్న ఎఫ్ ఎల్ ఎన్, హరివిల్లు కార్యక్రమాల ఉద్దేశం నెరవేరదని,విజయవంతం కావని అభిప్రాయపడ్డారు. ప్రతి తండాలో బడి ఉండాల్సిందే,ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాల్సిందే, తదనగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోనే ఈ 25 నెంబర్ జీవోను అమలు చేయాలని రావడం మరీ విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచించు కుని జీవో నెంబర్ 25 ను సవరించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని, తద్వార పేద, బడుగు,బలహీన వర్గాల పిల్లల చదువును ప్రోత్సహించాలని గుండు సురేందర్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ఉపాధ్యక్షు లు కొమ్ము రాజేందర్, సభ్యులు జి. శ్రీనివాస్, సదానందం, రఘు ప్రసాద్, తోటకూరి రాజు, సారంగపాణి,రమేష్, శ్రీనివాస్,గంగుల వేణు, వేణు గోపాల్, శ్రీశైలం, నవీన్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకంపై దరఖాస్తులు స్వీకరణ

### ప్రిన్సిపల్ జి ఉపేందర్ రావ్

### ఆదర్శ పాఠశాలలో బోధించిన వారికి తొలి ప్రాధాన్యం

నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అధ్యాపకుల నియామకం పై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకుతెలుగు,తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంవరకు బోటనీ సబ్జెక్టులు బోధించడానికి అతిథి అధ్యాపకుల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూఅతిథి అధ్యాపకులకు అర్హత బి ఏటి పి టి,ఎమ్మెస్సీ బోటనీ,ఉత్తీర్ణులై బిఈడి సర్టిఫికెట్ కలిగి ఉండాలని అన్నారు.వారికి గౌరవ వేతనంగా పీరియడ్ కు182 రూపాయల చొప్పుననెలకు18 వేల200 రూపాయలుచెల్లించబడుతుంది అని అన్నారు.ఈ తాత్కాలిక నియామకాలపైఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 26నసంబంధిత సర్టిఫికెట్లతో ఆదర్శ పాఠశాలలోడెమో క్లాసులకుహాజరవ్వాలని తెలిపారు.ఆదర్శ పాఠశాలలో బోధించిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందనిసూచించారు.

## తాటికొండకు బస్సు సర్వీస్‌ను పునఃప్రారంభించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యునుస్

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రం నుంచితాటికొండ గ్రామానికి మధ్య పూర్వం ఉన్నటువంటి బస్సు సర్వీస్ ను పునః ప్రారంభిచాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యునుస్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండ్ కంట్రోలర్ ఇ.సదేశ్ బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యునుస్ మాట్లాడుతూ తాటికొండ ఘనపూర్ బస్సు సర్వీస్ నిలిపివేయడం వల్ల వందల మంది విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. తాటికొండ,కొత్తపల్లి, జిట్టేగూడెం తదితర గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు ప్రజలు నిరంతరం ఘనపూర్ కు వస్తూ ఉంటారన్నారు. బస్సు సౌకర్యం ఉంటే ఏంతో మందికి మేలు



జరుగుతుందని అన్నారు తక్షణమే బస్సు సర్వీస్ ను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ,రాజకుమార్, జీవన్,రాము పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్టెరిలైజేషన్/ ఆపరేషన్ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలి



## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మహిళా శక్తి క్యాంటీన్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్); పట్టణంలోని వీధి కుక్కలు పట్టుకొని స్టీరిలైజేషన్ ఆపరేషన్ చేయవలసిందిగా సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ లో గల జంతువుల జనాల నియంత్రణ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో వీధి కుక్కలను పట్టుకొచ్చి స్టెరిలైజేషన్ ఆపరేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఏబీసీ సెంటర్లో పరిసర పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ కు సూచించారు. పట్టణంలోని (30) వార్డుల్లో ఉన్నటువంటి వీధి కుక్కలను పట్టి, త్వరితగతిన స్టెరిలైజేషన్/ఆపరేషన్ చేయించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో దాదాపుగా 1200 వరకు వీధి కుక్కలు ఉన్నాయని, నిన్నటి నుంచి ఈ వీధి కుక్కల జనన నియంత్రణ ప్రక్రియ ప్రారంభమవగా, ఇప్పటివరకు 25 వీధి కుక్కలను పట్టినట్లు వివరించారు. అదే విధంగా ఎఫ్ ఎస్ టి పి (ఫెటల్ సర్జరీ ట్రీట్మెంట్ ప్లాంట్) ను కూడా పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి బోనులో ఒక్కో వీధి కుక్కను పెట్టాలని, ప్రతి రోజూ 15 వరకు వీధి కుక్కలను పట్టాలని, 90 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న మాతా, శిశు ఆసుపత్రిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా క్యాంటీన్ లోని సీటింగ్, వంటగదిని పరిశీలించి, ఫ్రిడ్జ్, మెనూ తదితరాల



గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 200 మంది వరకు ఈ క్యాంటీన్ ను వినియోగించుకుంటారని, రూ. 8 లక్షలతో ఈ క్యాంటీన్ ను నిర్మించినట్లు వివరించారు. అలాగే నాణ్యమైన ఆహార ఉత్పత్తులను ఉపయోగించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్ ను విజయవంతంగా నడపాలని సంబంధిత మహిళా శక్తి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ (సెర్ప్) శ్రీనివాస్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. గోపయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ. మహిపాల్, మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ స్ఫూర్తి సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్







కాజీపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్. జీ. ఓ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (రెగ్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కింద) స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్ జీ ఓ హానర్ వారు సామాజిక కార్యకర్త, గుండబత్తిన జయరాజు (పోలీస్) బ్లడ్ ఆర్గనైజేషన్, బ్లడ్ మోటివేటెడ్ సామాజిక పని, మహిళా ఉపాధి, నిరుపేద కుటుంబాలకు రైస్ బ్యాగులు సాయం చేశారు, బాలల రక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కులు, ఇతర రంగాలలో అతను చేసిన సహకారానికి గుర్తింపు, ప్రశంసలతో స్ఫూర్తి అంతర్జాతీయ అవార్డు వారు ప్రకటించారు. ఈ క్లిష్ట సమయంలో మీ కృషి ,మద్దతు కోసం చాలా ధన్యవాదాలు, మీ మానవత్వం, సామాజిక సేవా దయ, శక్తి చాలా ప్రశంసించబడ్డాయి. ప్రతికూల పరిస్థితులలో మన దేశానికి మార్గదర్శకంగా నిలిచినందుకు ధన్యవాదాలు. గుండబత్తిన జయరాజు (పోలీస్)కు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రధానం ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, సెప్టెంబర్ నెల 29న హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతులమీదుగా స్ఫూర్తి ఇంటర్నేషనల్ అవార్డు బుక్ ఆఫ్ రికార్డును అందించడం జరుగుతుందని స్ఫూర్తి ఇంటర్నేషనల్ ఓల్ బుక్ ఆఫ్ రికారడ్స్ నిర్వాహకులు తెలిపారు. కరువు కాలంలో మూడు నెలల పాటు కూలీలకు, పేద కుటుంబాలకు రోజుకు రెండు పూటలా భోజనంతోపాటు, నిత్యవసర సరుకులు మాస్కులు పంపిణీ, కూరగాయల పంపిణీ, అందించడం జరిగిందని తెలిపారు. ఈ సేవతో పాటు నిత్సాహ నాయకులకు నిర్భాగ్యులకు ఆపదలో రక్తం సహాయం చేశాడు, సమాజంలో నిరుపేద కుటుంబాలలోని ఆపదలో ఉండి రక్తం అవసరం ఉన్నవారికి రక్తం అందించడం. బ్లడ్ ఆర్గనైజేషన్, బ్లడ్ మోటివేటెడ్. అలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్న గుండబత్తిన జయరాజు స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఎంపిక చేశారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని జయరాజు తెలిపారు.



## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి

దుగ్గొండి సెప్టెంబర్ 24(మేజరన్యూస్ ):దుగ్గొండి పోలీస్ స్టేషన్ ను నర్సంపేట ఏసిపి వి. కిరణ్ కుమార్ మంగళవారం తనకి చేశారు. తనఖిలో సిబ్బంది పరేడ్ ను పర్యవేక్షించారు.సిబ్బందికి ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి వస్తువులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్లో ఉన్న ప్రతి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు తనిఖీలో రౌడీషీటర్స్ సస్పెక్టలు, క్రైమ్ రికారడ్స్ ,జనరల్ డైరీ, కోర్టు కేసులు,సన్నిహిత దరఖాస్తులను, క్షుణ్ణముగా పరిశీలించడం జరిగినది. పోలీస్ స్టేషన్లో అన్ని గదులను, రికార్డులను శుభ్రంగా ఉంచినందుకు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఏసీపి అభినందించారు.

## కంఠాత్మకూర్ గ్రామంలో పోషమాస మహోత్సవం



పరకాల రూరల్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్: నడికుడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వాతి.మరియు సూపర్వైజర్ శ్రీదేవి.ఆధ్వర్యంలో పోషణ మాస మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మనం తినే ఆహారంలో పోషక విలువలు ఉండేలా తాజా కూరగాయలు పండ్లు తినాలని ముర్రుపాలు పిల్లల పెరుగుదలను పెంపొందిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ శుభ్రమైన వాతావరణం కొరకు మరియు ఆహార అలవాట్లు మార్చు కోవాలని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కరుణ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక కట్టడం గొల్లలగుడి దేవాలయం ఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు

### స్మిత ఎస్ కుమార్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్

వెంకటాపూర్, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వెంకటాపూర్లోని చారిత్రాత్మక కట్టడం గొల్లల గుడి దేవాలయం ఘటనపై స్థానిక వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు స్మిత ఎస్ కుమార్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన భారత పురావస్తు శాఖ సిబ్బంది గొల్లల గుడి ఆలయాన్ని శుభ్రపరిచే క్రమంలో దేవాలయంలోకి ప్రవేశించగా వారసత్వ కట్టడం గొల్లగుడి ఆలయాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు కనిపించిన ఆనవాళ్లను బట్టి నిర్ధారించుకున్నారు. ఆలయ మండపం యొక్క మధ్యలో అలంకరించబడిన భాగాన్ని, అలంకరించబడిన తామర మొగ్గను ముక్కలుగా చేసి వాస్తుశిల్పం బాగా దెబ్బతిన్న స్థితిలో నేలపై పడి ఉంది. ఈ సంఘటన పై పురావస్తు శాఖ సిబ్బంది వెంటనే వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేశారు. ఈ ఘటనపై వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. జిల్లా కలెక్టర్ గొల్లల గుడి ఆలయాన్ని 23 సెప్టెంబర్ 2024న ఇతర సంబంధిత అధికారులు మరియు హైదరాబాద్ సర్కిల్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారితో కలిసి సందర్శించారు. వారసత్వ కట్టడం విధ్వంసాన్ని తనిఖీ చేసే సమయంలో ఆలయ భద్రత కోసం ఈ క్రింది సూచనలను చేశారు. గొల్లల గుడితో పాటు శివాలయం వద్ద 24/7 భద్రతా సిబ్బందిని వాచ్ వార్డు విధులకు మోహరించాలి. గొల్లల గుడి ఆలయం, శివాలయం చుట్టూ సోలార్ లైట్లు అమర్చాలి. మూడు ఆలయాల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటి వద్ద నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. గొల్లల గుడి ఆలయం, శివాలయం మరింత నష్టాన్ని నిరోధించడానికి చిన్నపాటి పరిరక్షణ పనులు చేపట్టాలని సూచించారు.




## సంక్షేమ బోర్డును ఇతరులకు అప్పగించవద్దు

### ఏఐసీటీయు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న

కేసముద్రం,సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల వెల్ఫేర్ బోర్డును ఇతరులకు అప్పగించవద్దని ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఏఐసిటియు ఆధ్వర్యంలో వెల్ఫేర్ బోర్డును ఇతర సంస్థలకు అప్పజెప్పొద్దని ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ.. 2009 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనం నిమిత్తం ఇట్టి బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ ఇప్పటి రాష్ట్ర పాలకవర్గం దీనిని ఇతర సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేస్తుందని, ఇట్టి ఆలోచనలు ఉపసంహరిం చుకోవాలని కోరారు. ఖాళీగా ఉండబడిన పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకునేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని గ్రామ గ్రామాలలో ఉద్యమాలు చేపడతామని కంచ వెంకన్న తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధరావత్ రమేష్ ఎలక్ట్రికల్ వర్కర్స్ నుండి గోపన్న, రవి, శంకర్ నాయక్ ,ఉపేందర్ శీనన్న , ఎ. రవి,పి వెంకటయ్య, సాంబయ్య, సిహెచ్ రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం అందజేత



కేసముద్రం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాత బజారు కు చెందిన పలు కుటుంబాలు వరద ప్రభావానికి గురై తీవ్రంగా నష్టపోగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ పిలుపు మేరకు రాథోడ్ అనిల్ చేతుల మీదుగా 24 బాధిత కుటుంబాలకు మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాథోడ్ అనిల్ మాట్లాడుతూ.. మరి కొంతమంది వరద బాధితులు మిగిలి ఉన్నారని, వారికి సైతం బియ్యం అందజేయాలని మాజీ సర్పంచ్ సుజాత హరీష్ నాయక్ తమను ఆదేశించారని,ఆయన ఆదేశానుసారం మిగిలిన వారి వివరాలను సేకరించి వారికి సైతం బియ్యం అందజేస్తామని రాథోడ్ అనిల్ తెలిపారు.

## మొట్లపల్లి లో ప్రపంచ నదుల దినోత్సవ ర్యాలీ




మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని మొట్ల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రపంచ నదుల దినోత్సవ ర్యాలీ ని గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా నదుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు గ్రామంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్లే కార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టామన్నారు. అనంతరం బతుకమ్మ వాగు దగ్గర,బ్రతుకమ్మ ఆట ఆడుకునే చోట స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్,గాజు పెంకులు, చెత్త చెదరాన్ని ఏరి వేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జంపాల సుజాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నరసింహస్వామి, సంపత్ కుమార్,వీరయ్య, ఉమారాణి, కే రవీందర్, గ్లోరి రాణి, ఎన్ రవీందర్, శోభా రాణి, శకుంతల, సందీప్,కవిత ,రవి ప్రసాద్ మరియు ఎన్సిసి క్యాడేట్స్, పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ సీరోల్ పోలీస్

### మతిస్థిమితం లేని వృద్దుని కాపాడిన సీరోలు పోలీసులు

### వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన

### సీరోల్ ఎస్ఐ సిహెచ్ నగేష్ కీలక పాత్ర

### బంధువులకు అప్పగింత

### బ్లూకోట్స్ పోలీసులను అభినందించిన గ్రామస్తులు




కురవి(సీరోలు) సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మతిస్థిమితం లేని ఓ వృద్ధుడు పంట పొలాల్లో తిరుగుతుండగా 100కు డయల్ చేయడంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన సీరోలు పోలీస్ స్టేషన్ కు సంబంధించిన బ్లూ కోట్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ వృద్ధుడిని కాపాడి హ్యాట్సాఫ్ అనిపించుకున్నారు.



మంగళవారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం (సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని) కొత్తూరు ( సీ) గ్రామ శివారులోని పంట పొలాల్లో మరిపెడ మండలం ఉల్లేపల్లి శివారు లూనావత్ తండాకు చెందిన 65 ఏళ్ల బానోత్ సిరి అనే వృద్ధుడు మతిస్థిమితం లేక మంగళవారం తిరుగుతున్నాడు. 100కు డయల్ కాల్ రావడంతో సీరోలు పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ కానిస్టేబుల్స్ డి.విద్యాసాగర్ , ఎం.రాము వెంటనే స్పందించారు. హుటాహుటిన కొత్తూరు (సీ) గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన తండా మల్లయ్య, బానోత్ రాందాస్ సహకారంతో పొలాల్లో తిరుగుతున్న వృద్ధుడి వద్దకు వెళ్ళి పొలాలు నుంచి బయటకు తీశారు. బురదతో ఉన్న వృద్ధుడికి అంటిన బురదను శుభ్రంగా కడిగారు. టిఫిన్ పెట్టించారు. వృద్ధుడి అడ్రస్ తెలుసుకున్న కానిస్టేబుల్స్ అతని మరదలు బానోత్ కవితకు సమాచారం అందించారు. ఆమె సంఘటన స్థలానికి రావడంతో మతిస్థిమితం లేని వ్యక్తిని మరదలుకు అప్పగించారు. మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడిన సీరోలు బ్లూకోట్స్ కానిస్టేబుల్స్ ను గ్రామస్తులు అభినందించారు.

## విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి

### కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

### ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక సేవా కార్యక్రమాలలోముందుండాలని కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలోఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరంప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులువిద్య, సాంస్కృతిక, సేవ కార్యక్రమాలలో పాల్గొనడంతోవ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని అన్నారు. సామాజిక నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపాత్ర చాలా కీలకమైనదని, విద్యార్థులు క్యాంపస్ టూ కమ్యూనిటీ ,కాలేజ్ టు విలేజ్,నాలెడ్జ్ టు యాక్షన్ ఈ మూడు విషయాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశ సమాజ సేవా మార్పు



కోసం ప్రాణాలర్పించినస్వామి వివేకానంద,పూలే,అంబేద్కర్,మదర్ థెరిస్సాసేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, కవిరాజు,ప్రకాష్ బాబు ,రఘురాం, సుధాకర్, రామ్మూర్తి, శ్రీనివాస్ ,సతీష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు ,మహేందర్,యాకన్న,సుభాష్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీనివాస్



పరకాల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: పరకాల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీనివాస్‌ను నియమిస్తు ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు రవీంద్రనాయక్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుండి బలోపేతానికి కృషి చేసినందుకుగాను పాలకుర్తి శ్రీనివాస్ ను నియమించినట్లు గుగులోతు రవీంద్రనాయక్ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్, డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, దొమ్మటి సాంబయ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి, డిసిసి నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంక్రటాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాలకుర్తి శ్రీనివాస్ తెలిపారు.

### నేడు పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో

## వాహనాల వేలం

### పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజి



పరకాల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ : నేడు పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడిన 16 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజి తెలి పారు. అసక్తి ఉన్న వారు వాహ నం యొక్క అప్ సెట్ ప్రైజ్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొన్నాలని పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు.

# డీలర్లకు అవగాహన సమావేశం



కేసముద్రం,సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు మంగళవారం కేసముద్రం,ఇనుగుర్తి మండలాలకు చెందిన ఎరువులు, పురుగు మందుల,విత్తన డీలర్లకు మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు హాజరై మాట్లాడుతూ...ప్రతి ఎరువుల డీలరు పీఓఎస్ మిషను,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, గోదాం బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లుగా వ్యాపారం చేసుకోవాలని, అదేవిధంగా ఎరువులకు సంబంధించినటువంటి అన్ని కంపెనీల ఓ ఫామ్ లు, లైసెన్స్ లో పొందుపర చుకోవాలని, ప్రతి ప్రోడక్ట్ కు సంబంధించి, ఇన్వాయిస్ లు బిల్లులు,మెయింటైన్ చేయాలని అలా చేయని డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.అదేవిధంగా పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి ప్రతి కంపెనీ పీసీ ని ( ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ ) పురుగుమందుల లైసెన్స్ లో పొందుపరచుకోవాలని అన్ని రకాల కంపెనీకి సంబంధించినటువంటి, ఇన్వైసెస్ బిల్ బుక్కులు మెయింటైన్ చేయాలని, వారు కోరారు. ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డులు మెయింటైన్ చేయాలని వారు తెలిపారు. నిబంధనలు పాటించని సంబంధిత డీలర్ పై చట్టపరమైన,శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.కొత్తగా ఎరువుల గోదాములు తీసుకున్నట్లయితే వాటిని లైసెన్స్ యందు పొందుపరచుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాధికారి బి. వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి డి. రాజేందర్, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల ఎరువులు,పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నర్సంపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య):సర్పంచులకు, ఎంపిటిసిలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని మంగళవారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నియోజక వర్గం లోని 6 మండలాలకు సంబంధించిన మాజీ ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షులు నామాల సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పు లు చేసి పనులు చేస్తే ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా చతికిలపడి రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 26న ఎంపీడీవో కార్యాలయాల ముందు శాంతియుతంగా ధర్నా నిర్వహించి 27న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వాలని సమావేశం నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాదాసి రవి, తిరుపతి రెడ్డి, అనుముల కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

### గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్

నర్సంపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 2024-25 విద్యా సంవ త్సరంలో పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన గౌడ విద్యార్థులకు హన్మకొండలోని సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘాల ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెంది, ప్రభుత్వ పాఠశాల, గురుకులాల్లో చదివి పదవతరగతిలో 10/10 మార్కులు సాధించిన నిరుపేద గౌడ విద్యార్థులు మాత్రమే ఈ ప్రోత్సాహక బహుమతులకు అర్హులని,10,వ తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డ్, కులం సర్టిఫికెట్స్ కాపీలను హన్మకొండ నయిం నగర్ లోని మోషన్ కళాశాలలో అందజేయాలన్నారు.. హన్మకొండ హంటర్ రోడ్ లో గల గౌడ హాస్టల్ నందు ఈ నెల 29 వ తారీఖున విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పరపతి సంఘాల అధ్యక్షులు అంబాల సూర్య నారాయణ గౌడ్, కార్యదర్శి గట్టు సత్యనారాయణ గౌడ్, కన్వీనర్ తండ నాగయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో అందజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9701275354 నెంబర్ కు సంప్రదించాలని రమేష్ గౌడ్ తెలిపారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వాలు సహకరించాలి

### డా. పల్లెపాడు దామోదర్




ఆత్మకూరు సెప్టెంబర్ 24, (సూర్య న్యూస్): మహిళలకు సాధికారత చేకూరాలంటే వారికి పూర్తి హక్కులు కల్పించి ప్రభుత్వాలు సహక రించాలనిడా. పల్లెపాడు దామోదర్ కార్యదర్శి, సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రం లోసర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా సహాయత కమిటీల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడా రు. మహిళల అభివృద్ధి హక్కులు సాధించుకున్నప్పుడే సాధ్యం అని అన్నారు. అన్నిరంగాలలో మహిళలు ముందు ఉన్నప్పటికీ తమకు వచ్చే సమస్య ను, ఎదుర్కొనే ఇబ్బంది చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. మహిళ ల సమస్య ల పరిష్కారానికి ఎన్నో చట్టాలు, వ్యవస్థ లు ఉన్నాయని అన్నారు. కార్యక్రమం లో పరకాల సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ గ్రామాలలో మహిళలకోసం, వారి అభివృద్ధి



కోసం ఎన్నో పథకాలు, అవకాశాలు ఉన్నాయి అని, వాటిని ఉపయోగించుకొనేటట్లు చేయాలని అన్నారు. కుటుంబా లలో ఆడమగ తేడా లేకుండా సమాన విలువ ఇచ్చి పెంచాలని, కుటుంబ ప్రభావం వ్యక్తిమీద ఎక్కువ ఉంటుంది అని, తర్వాత సమాజ ప్రభావం ఉంటుంది అని అన్నారు. ప్రముఖ న్యాయవాది టింగి లికారి సత్యనారాయణ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగ పడే చట్టాలు గురించి వివరించారు. సర్వో దయ సంస్థ గ్రామ స్థాయిలో 9మంది తో కమిటీ లను ఏర్పాటు చేసి మహిళా సమస్య లపై పనిచేసే విధం వారికి శిక్షణ కల్పించడం జరుగుతోందని అన్నారు.మహిళల సమస్య లపై పని చేసే వ్యవస్థలు కలిసి పని చేసినప్పుడు పరిష్కారం తొందరగా జరుగుతుంది అని అన్నారు. సమస్య గుర్తించిన వెంటనే పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ భాగ్యలక్ష్మి, ఆత్మకూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి,సీసీ శ్యామ్సన్ సర్వో దయ సభ్యులు కవిరాజ్ ఇందిర, రవీందర్, ఆయా గ్రామ ల మహిళల సహాయత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశస్త యాప్ పై అవగాహన కార్యక్రమం

### జిల్లా కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ కుడికాల సుభాష్

చెన్నారావుపేట సెప్టెంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): ప్రశస్త యాప్ పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. మంగళవారం మం డల కేంద్రంలో అన్ని పాఠశాలల్లో ఉన్నటువంటి దివ్యంగులను గుర్తించే ప్రశస్త యాప్ గురించి అవగాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ కుడికాల సుభాష్, జిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ హాజరై విద్యార్థుల లక్షణాలను బట్టి దివ్యాంగులను గుర్తించాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి రత్నమాల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంబంధిత ప్రశస్త యాప్ లో పేర్కొన్న అంశాల ఆధారంగా దివ్యంగత ఉందా లేదా అనేది గుర్తించాలని పేర్కొ న్నారు. ఎంపిడిఓ శ్రీవాణి మాట్లాడుతూ ఈ ప్రశస్త యాప్ ద్వారా ఉపాధ్యాయులు మొదట విద్యార్థులను వారి లక్షణాలను బట్టి గుర్తిస్తే వారి వైకల్యాన్ని బట్టి వారికి సదరం సర్టిఫికెట్ గాని వైద్య పరంగా సూచనలను కూడా ఇవ్వవచ్చని తెలిపారు. అలాగే కస్తూర్బా పాఠశాలను అధికారులు సందర్శించడం జరిగింది. విద్యార్థినిల



తరగతి భోదనను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునుపాటి పాపమ్మ, ప్రధానో పాధ్యాయులు జయ, సలీమ్, రవీందర్, భద్రయ్య, తేజస్విని, కిషోర్, రవి, ఈర్య, సుధాకర్ రెడ్డి, విజయ్, రవి, వేద ప్రకాష్, హామీదా బాను, శ్రీనివాస్, కట్టస్వామి, జ్యోతి, పవన కుమారి, రాజ్యలక్ష్మి, రాజ్ కుమార్, శ్రావణ్ గోదాదేవి, ఉమాదేవి, పరమేశ్వర్, ఇంద్రసేనా రెడ్డి, నాగేశ్వర చారి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్సు పర్సన్స్ మర్రి రాజేష్, వరికోలు శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పి లు సంపత్, స్వామి, శిల్ప, మెసెంజర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షునికి పరామర్శ



కేసముద్రం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబా బాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్ తండ్రి యమగాని జానయ్య ఇటీవల మృతి చెందగా జానయ్య దశదిన కర్మకు కేజీ కేఎస్ అధ్యక్షులు ఎం వి రమణ, సీపీఎం నాయకులు సాధుల శ్రీనివాస్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి,జానయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆ దేవుని సన్నిధిలో జానయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గుణగంటి మోహన్, గౌని వెంకన్న, చిత్తనూరి శ్రీనివాస్,మోడం వెంకటేశ్వర్లు,గౌర్రె వెంకన్న, నరేటి కొమురయ్య,రేసు వెంకటేశ్వర్లు,నరేటి సత్యం, పానుగంటి ప్రభాకర్, నరేటి సత్యం, సురేందర్ గౌడ్, గండి వీరేందర్ గౌడ్, జిల్లా, మండల,గ్రామ సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.